## పట్రాయని నారాయణమూర్తి గారితో ఇంటర్వ్యూ

వాసా కృష్ణమూర్తి, వాసా సాంబయ్య గారు అన్నదమ్ములు. కృష్ణమూర్తి కొడుకు వెంకట్రావు. ఈ వెంకట్రావు విజయనగర ఆస్థాన విద్వాంసులు. అంటే కాలేజీలో వీణ పండితులు. ఈ వీణ పండితుడే కాకుండా మహారాజా అలక నారాయణగారి తాలూకు కూతుళ్ళకు వాసా వెంకట్రావుగారు సంగీతం చెప్పారు. వాళ్ళ పేర్లు జ్ఞాపకం లేదు.

ఆస్థాన విద్వాంసులు కలిగొట్ల కామరాజుగారు. పెదగురాచార్యుల రమణయ్యగారు వీణా రమణయ్యగారు వీరందరు కూడా ఆస్థాన విద్వాంసులు. వాసా కృష్ణమూర్తిగారు, వాసా అప్పయ్యగారు పల్లవులు రాసారు. అప్పయ్యగారు పల్లవి హిందోళ రాగంలో పాడారు. వీళ్ళకు మహా అయితే 5,6,10 రూపాయల జీతాలుండేవి. నెలకు జీతాల 2-50 జీతం ఉన్న వాళ్ళు కూడా ఉన్నారు. ఆనాడు వీళ్ళకు భూములిచ్చారు. ఏ శుభకార్యాలొచ్చినా విద్వాంసులకి ఏదో ఒకటి ఇస్తూనే ఉన్నారు. జీతాలు మట్టుకు ఇంతే కానీ భూములూ వాటి వల్లా ఆస్థానంలో వుంటూండేవారు. ఆ తర్వాత విజయనగరం సంస్థానంలో కాలేజీ పెట్టినపుడు బొబ్బిలి సంస్థానంలో ఉన్న వాసా వెంకటరావు గారు విజయనగరం కాలేజీకి వచ్చారు. మొట్టమొదట్లో వీణ ప్రొఫెసర్‌గా, ఆదిభట్ల నారాయణదాసు ప్రిన్సిపల్‌గా ద్వారం వెంకటస్వామి నాయుడు వైలిన్‌గా, కలిగొట్ల కామరాజుగారు ఓకల్‌గా శంబరదాసు అనే ఆయన ఓకల్ క్రింద ఉండేవారు.

మునిస్వామి అనే ఆయన పెద్ద సన్నాయి వాయించడానికి వీరన్నడోలు, నటేశం డోలు, ఆంధ్రమణి అయ్యర్, కోలంకి వెంకట్రాజు, ఆయన మృదంగానికి సన్యాసిరాజు వీళ్ళందరికీ పూర్వం మృదంగానికి అలాగే మద్దెల అప్ప మృదంగంలో చాలా ప్రసిద్ధుడని అనుకునేవారు ఆ రోజుల్లో. ఇతడు సప్తస్వరాలూ కూడా స్వరాలు వేస్తుంటే అనుసరించి వాయించేవాడు అని అనుకునేవారు.

పెద గురు రాయాచార్యుల రమణయ్య గారి దగ్గర ఆనంద గజపతి సంగీతం నేర్చుకున్నారు. వీణా రమణయ్యదాసుగారు ఆనంద గజపతి మహారాజు కలిసి సాధకం చేసేవారు, అంతే తప్ప గురువు కాదు.

ఆనంద గజపతి పంచమం విసర్జించి కళ్యాణి రాగంలో ఒక అటతాళ వర్ణమో ఆది తాళ వర్ణమో రాసినట్లు జ్ఞాపకం.

మా నాన్నగారు రాసిన విధంగా ఆ మోడల్‌లోనే ఆనందగజపతి వర్ణం ఉండేది.

వాసావారు. పేరి రామ్మూర్తిగారు కూడా రాసారు.

ఈ జక్కిణ దరువులు వీణకి ప్రత్యేకంగా ఒక కోర్సుగా పెట్టేవారు. అందరూ ఆ కోర్సు చదివేవారు. తప్పనిసరిగా గీతాల్లో మలహరి గీతాలు, రక్తిరాగ గీతాలు, ఘనరాగ గీతాలు ప్రబంధ గీతాలు, కైవార ప్రబంధాలు అని వుండేవి. రకానికి 2,3 అయినా చెప్పేవారు. గుమ్మలూరి లక్ష్మీనారాయణ అనుకుంటాను. అతను వాసా అప్పయ్యగారి దగ్గర సంగీతం నేర్చుకుని శ్రీనివాసాప్పయ్య గురుచరణం అని గీతం రాసారు. మలహరి గీతం కంటే ముందు ఈ గురుధ్యానం చెప్పేవారు.

ఆ తర్వాత బొబ్బిలి రాజావారు భోగం మేళం అవుతుంటే గురువుగారూ వాయించండి అని చెప్తే వీణ వదలేసి, ఆనాటి నుండి వీణ కూడా మానేసాడు. ఈయనే భోగం మేళం వెనుక వాయించమన్నందుకు మళ్ళీ రాజావారు కబురు పెడితే ఆ గుమ్మలూరి లక్ష్మీనరసింహం చచ్చిపోయాడు లేదు అని చెప్పి ఆ రోజునుండి వీణ మానేసాడు. నాలాంటి వాళ్ళ చేతిలో వీణ ఉండడం చేత కదా! వీణ వాయించమన్నాడు. వీణ మర్చిపోయాడు అని చెప్పి వీణ వాయించలేదు.

ఆనాడు బ్రతకడానికి పెద్ద ఉద్యోగం కావాలి సద్యోగం కావాలనే లేదు. ఆనాడు పంటలు బాగా పండేవి. ఎవరో ఒకరు ఏదో ఒకటి ఇచ్చేవారు. మాధవ కబళం మాత్రం కాదు.

గుప్పయ్య సత్యమూర్తి విజయనగరం కాలేజీలో సైలన్ ప్రొఫెసర్ పట్రాయని సీతారామ శాస్త్రి గారి తర్వాత పని చేసారు.

నారాయణదాసు గారు నృత్యం, గానంలో కూడా మహా పండితులు అలాగే చాలా గ్రంథాలు రచించాడు. నారాయణదాసుగారు 60, 70 ఏళ్ళ ప్రాయంలో కూడా సంగీతం నాట్యం చెప్పడం నేను చూసాను.

**వీణా రమణయ్య గారి గురించి:** అతను వైణికుడు. బాగా విపరీతమైన తానంలో అభేద్యమైనటువంటి తానం వాయించేవాడు. తానం వాయించడమంటే అంత స్పీడు తానాన్ని వాయించినవాడు ఆ కాలానికి లేడు. కీర్తన సంప్రదాయ పద్ధతి అదంతా కూడా చేసినది సంగమేశ్వరశాస్త్రి గారు. ఇది కూడా వాసావారి సంప్రదాయాలే. కాని ఒక ప్రత్యేకతగా సంగమేశ్వరశాస్త్రి ఉండేవాడు. ఇప్పుడు మనం చేస్తున్న నెరవల్ అసలు రాగం తానం ఒక కచేరీ పద్ధతి ఇదంతా కూడా సంగమేశ్వర శాస్త్రి దగ్గరదే.

'కాజ' అగ్రహారంలో మధురాపంతుల పేరయ్యశాస్త్రి గారని ఉండేవారు. అక్కడినుండి సంగీతం నేర్చుకుందామనే ఆసక్తి చేత తంజావూరు వెళ్ళిపోయారు ఇద్దరన్నదమ్ములూ. ఇద్దరిలో పేరయ్య శాస్త్రి గారికి సంగీతం వచ్చింది. వారి అన్నగారికి వంట వచ్చింది. అన్నగారి కంటే సంగీతం అద్భుతంగా పాడేవాడు, కాని లౌకికజ్ఞానం అన్నగారికి ఉండటం చేత ప్రతీ విషయం కూడా ఏది చేయాల్సి వచ్చినా అన్నగారే చేసేవారు. దీంట్లో కలిగొట్ల కామరాజు గారుండేవారు. ఫిడేలు చాలా అద్భుతమైన శిక్షణ. అలాగే పొడుగు రామ్మూర్తి అనే ఆయన ఉండేవారు. అతను కూడా విపరీతమైనటువంటి వైణికుడు. చాలా బాగా వాయించేవాడు.

ఈ పొడుగు రామ్మూర్తి కాక కలిగొట్ల కామరాజు దగ్గరో లేకపోతే ఎవరి దగ్గరో నేర్చుకున్నాడు. కానీ చాలా మంచి విద్వాంసుడు.

సుమారు 70 సం॥లు. అలక నారాయణ గజపతి తర్వాత సంస్థానం ప్రభుత్వాధీనం అయింది. అతను చనిపోయిన రోజునే అయిందేమో!

అలక నారాయణ గజపతి సంస్థానాన్ని గెలుచుకుని ఆ వేళ నగారా వాయించడం నేను విన్నాను.

ఆకొండి నారాయణ శాస్త్రిగారు గర్ల్స్ స్కూల్లో టీచరు. తర్వాత పూజామందిరంలో గాయకులు. వాళ్ళు పూజలు చేస్తుండేవారు. ఆనాడు శాస్త్రిగారు వెళ్ళి వీణ వాయించడం గాని గాత్రం పాడటం కాని చేసేవారు. జోస్యుల సూర్యనారాయణగారు ఆకొండి వారి శిష్యుడు. కానీ వారు ఏ సంస్థానంలో కూడా లేరు. గాత్రం పాడేవారు. వైలన్ కొంత వాయించేవారు.

తర్వాత పేరి రామ్మూర్తి గారు అతన్నే పేరిబాబు అంటారు. అతను చాలా రచనలు చేశాడు. కాని పబ్లిక్‌కి తెలియదు.

అయ్యగారి సోమేశ్వరానికి అతని రచనలు బాగా వచ్చేవి. ఆ సోమేశ్వరం బెజవాడ కాలేజీలో ప్రిన్స్‌పాల్‌గా కూడా పని చేశారు. ఆయన రాసినవి జక్కిన దరువులు (చిక్కన్ దరువులు) అనేవారు